## నీ నిత్య గమ్యం ఏమైయుంటుంది?

I. పాపమనగా నేమి?

______________________________ రోమా 14:23

______________________________ 1 యోహాను 3:4

______________________________ 1 యోహాను 5:17

______________________________ యాకోబు 4:17

II. నీవు పాపివా?

1. ఏలయనగా ______________ పాపము చేసి. రోమా 3:23
2. నీతిమంతుడు ______________ ఒక్కడైనను లేడు. రోమా 3:10
3. మనము పాపము లేనివారమని చెప్పుకొనినయెడల, మనము ________ మరియు మనలో ______________________. 1 యోహాను 1:8


III. రక్షింపబడినవాని మరియు పాపి యొక్కయు గమ్యమేమైయుంటుంది?

| పాపి | రక్షింపబడినవాడు |
| --- | --- |
| ______________ మత్తయి 25:41 | ______________ మత్తయి 25:46 |
| ______________ ప్రకటన 14:11 | ______________ ప్రకటన 14:13 |
| ______________ మత్తయి 25:30 | ______________ ప్రకటన 21:4 |
| ______________ రోమా 2:9 | ______________ మత్తయి 25:23 |
| ______________ యోహాను 8:21 | ______________ యోహాను 14:3 |
| ______________ మత్తయి 10:28 | ______________ 1 పేతురు 1:3, 4 |

IV. నీ నిత్య గమ్యము నిర్ణయింపబడుతుంది నీవు ఏమి చేసి లేక చేయకపోతే?

| | |
| --- | --- |
| ______________ రోమా 2:8 | ______________ మత్తయి 7:21 |
| ______________ 2 థెస్స. 1:8 | ______________ హెబ్రీ. 5:9 |

Copyright 1965 - Gospel Light Pub. Co., Delight, AR 71940


పరలోకం
క్షమించబడెను
నూతన జీవితం
రక్షింపబడిన
క్షమించబడని
ప్రాచీన జీవితం
నశించిన
నరకం

స్టడీ షీటు ప్రెసెంట్ చేయడం:

# "నీ నిత్య గమ్యం ఏమైయుంటుంది?"

"నీ నిత్య గమ్యం ఏమైయుంటుంది?" అనే స్టడీ షీటు దాదాపు ఏ స్టడీ షీటు తరువాతనైనా ఉపయోగించవచ్చు. "రక్షణ" అనే స్టడీ షీటు ప్రెసెంట్ చేసేవరకు ఈ స్టడీ షీటు ప్రెసెంట్ చేయకపోవడం ఉత్తమంగా ఉండవచ్చు. విద్యార్థిని సువార్తకు విధేయునిగా అంగీకరింపజేసేందుకు ఉపాధ్యాయుడు ఈ షీటును ఉపయోగించాలనుకుంటాడు.

**ఉద్దేశం**

విధేయత అవిధేయతల ఫలితాలను తెలియజేస్తూ, ప్రభువైన యేసుకు తానిచ్చే ప్రత్యుత్తరం తన నిత్య గమ్యంమీద ఎలా ప్రభావాన్ని కనుపరచుతుందో విద్యార్థికి గ్రహింపుకు తేవడమే "గమ్యము" అనే షీటు ఉద్దేశం.

**సంక్షిప్తంగా పాఠం**

పాపమంటే ఏమిటి, అందరు పాపం చేశారని ఈ పాఠం చూపుతోంది. క్షమింపబడని పాపి గమ్యానికి, క్షమింపబడిన పాపి గమ్యానికి ఉండే తారతమ్యం చూపబడింది. శిక్షింపబడతామా లేక బహుమానమే పొందుతామా అనేది సువార్తకు మనం లోబడడం, లోబడక ఉండడం అనేదానిమీద ఆధారపడియుంటుంది.

---

**పరిచయం**

గత పాఠాలలో, పాప మరణాలకు మూలము, పాపంనుండి మనిషిని రక్షించే దేవుని సంకల్పము, మరియు రక్షణకు మార్గము యేసు అను సంగతులను చదివాం. ప్రభువైన యేసుకు లోబడాలనుకోకపోతే, మన నిత్య గమ్యం ఏమైయుంటుంది? (అపో. 3:23 చదువు.) క్రీస్తు చిత్తాన్ని అంగీకరించడం మనకు అతి ముఖ్యం. దాని మీదనే మన నిత్య గమ్యము ఆధారపడుతుంది. మనం ఎన్నడు పాపం చేయకుంటే, శిక్షింపబడతామని ఆలోచించవలసిన అవసరమే ఉండదు.

**I. పాపమనగా నేమి?**

పాపమంటే ఏమో గ్రహించని కారణాన మనమెంత తరచుగా పాపం చేస్తామో మనలో ఎక్కువ మందిమి గుర్తించలేక పోతాం. క్రొత్త నిబంధనలో "పాపము" అనే

పదం *hamartia* అనే గ్రీకు రూపంనుండి వచ్చింది, "గురి తప్పుట, బాధ్యతలో తప్పి పోవుట" అని దానికి భావం. బైబిల్లో పాపం అనేక సార్లు కన్పిస్తుంది ఎందుకంటే మానవ చరిత్రలో పాపము ప్రముఖపాత్ర వహించింది.

దేవుడు తనను, తన స్వభావాన్ని మనం జీవించవలసిన ప్రమాణంగా ప్రసాదించాడు (1 పేతురు 1:14–16). దేవుడు మనలను తన స్వరూపంలో సృజించారు (ఆది. 1:26, 27). మనం పాపం చేసినప్పుడు, దేవుడు మనకు ప్రసాదించిన స్వభావాన్ని అతిక్రమిస్తున్నాం. దేవుడు మనకొరకు చేసిన నమూనాను నెరవేర్చకుండ తప్పిపోతున్నాం మనం పాపం చేసినప్పుడు, దేవుడు మనకు దయచేసిన స్వభావాన్ని చెరుపుకొంటున్నాం.

పాపమంటే ఏమిటో బైబిలు నాలుగు ప్రతిపాదనలలో తెలిపింది. పాపమంటే ఏమిటో మనం అర్థం చేసికొనడానికి, మనం ఆలోచించబోయే తొలి ప్రతిపాదన, పౌలుచే రాయబడింది. పాపమని పౌలు ఏమి చెప్పుతున్నాడు? [రోమా 14:23 చదువు.] పాపమనగా నేమి? ["విశ్వాస మూలముకానిది ఏదో అది పాపము" అని ఖాళీని పూరించు. సరియైనదని మనం ఒప్పుకొని దానిని చేయడం పాపం. దేవుని వాక్యాన్ని, దైవసందేశాన్ని వినడంవలన విశ్వాసం కలుగుతోంది (రోమా 10:17), మనం దేవుని వాక్యం తెలిపిన దానిని చేసినపుడు, మనం విశ్వాసంవలన కార్యం జరిగిస్తాం గనుక సరిగా చేసినవారమై యుంటాం. దేవుని వాక్యము ఏమి చెప్పుతుందో మనం ఎరిగినట్లయితే, మనం రైటు చేస్తున్నామో లేదో అనే సందేహం లేకుండా మనం నడవవచ్చు. దేవుడు ఏమి చెప్పాడో మనం గ్రహించనందున ఏది తప్పో ఏది ఒప్పో మనం నిశ్చయత కలిగియుండకపోవచ్చు. ఏదో ఒకటి తప్పని మనం నమ్మినప్పుడు, లేదా అది చేయడం రైటు అనే సందేహం వచ్చినప్పుడు, మనం ఎలాగైనా దానిని చేసినప్పుడు, మనం పాపము చేసినవారమై యుంటాం. విశ్వాసమూలము కానిది ఏదో అది పాపము. చేయాలో చేయకూడదో సందేహించి చేసినవాడు పాపం చేస్తున్నాడు.

మనం ఆలోచించబోయే రెండవ ప్రతిపాదన అపొస్తలుడైన యోహానుచే రాయబడింది. పాపమని యోహాను ఏమి చెప్పాడు? [1 యోహాను 3:4 చదువు.] పాపమంటే ఏంటి? ["ఆజ్ఞాతిక్రమమే పాపము" అని ఖాళీని పూరించు.] "అతిక్రమము" అంటే ఆజ్ఞ లేక "చట్టముచేత ఏర్పరచబడిన హద్దులు దాటిపోవడం, చట్టము యొక్క అనుమతి లేకుండ క్రియ జరిగించడం." పాత నిబంధనలో ఉండే చట్టాన్ని గూర్చి యోహాను రాసియుండడు ఎందుకంటే క్రైస్తవుడు ధర్మశాస్త్రం క్రింద లేడు గనుక (గలతీ. 3:24, 25). "క్రీస్తు యొక్క చట్టాన్ని" గూర్చి యోహాను రాసియుండవచ్చు (1 కొరింథీ. 9:21). ప్రభువైన యేసు ఉపదేశానికి తన జీవిత విధానాన్ని పరిమితి చేసికొననివాడు పాపం చేస్తున్నాడు గనుక, దేవుని దృష్టిలో అతడు పాపిగా ఎంచబడతాడు. ఆజ్ఞాతిక్రమము పాపము.

మనం ఆలోచించబోయే మూడవ ప్రతిపాదన కూడా యోహానుచేత రాయబడిందే. పాపమని యోహాను దేనినంటున్నాడు? [1 యోహాను 5:17 చదువు.] పాపమంటే ఏంటి? ["సకల దుర్నీతియు"తో ఖాళీని పూరించు.] అవినీతి క్రియ పాపమని మనం తరచుగా భావిస్తాం, కాని అంత తీవ్రమైనవి కావని మనం నమ్మే తక్కినవాటిని మనం

పాపము అనుకోము. అవినీతి క్రియ ఘోరమైందయినా కాకపోయినా, అది దేవుని దృష్టిలో పాపమే. సకల దుర్నీతియు పాపమే. మనం చదువబోయే నాల్గవ ప్రతిపాదన యాకోబుచేత రాయబడింది. పాపమని యాకోబు దేన్ని గూర్చి చెప్తుతున్నాడు? [యాకోబు 4:17 చదువు.] పాపమంటే ఏంటి? ["మేలైనది చేయనెరిగియు ఆలాగున చేయని వానికి పాపము కలుగును" అని ఖాళీని పూరించు.]

పాపమును గూర్చిన మొదటి మూడు ప్రతిపాదనలు తప్పు మార్గంలో ఆచరించడం పాపమని బయలుపరచుతున్నాయి. తప్పు కార్యాలలో పాలుపొందడాన్ని గూర్చి అవి తెలుపుతున్నాయి. ఎందుకంటే మనం దేవుని ప్రమాణాలనో లేక మనసొంత ప్రమాణాలనో అతిక్రమించినవారమైయుంటాం. దీనికితోడు, మనం చేయనెరిగిన మంచి చేయకుండా ఉండడం పాపమని యాకోబు అన్నాడు. అవసరతలో ఉన్న వ్యక్తికి సహాయపడాలని మనకు తెలిసినప్పుడు, దేవుని చిత్తం ఎవనికో ఒకనికి ఉపదేశించాలని భావన కలిగినప్పుడు, వాటిని మనం చేయనప్పుడు, మనం పాపం చేస్తున్నాం. మేలైనది చేయ నెరిగియు అలాగున చేయకపోవడం పాపం.

ఈ భాగంలో మనం ఏమి నేర్చుకున్నాం? రైటా అని సందేహం వచ్చి దానిని చేసినపుడు, చట్టంచేత ఏది అనుమతింపబడలేదో దానిని చేసినపుడు, నీతి తప్పిన పనినేదైనా చేసినపుడు, ఎరిగిన మేలు చేయనపుడు, పాపం కలుగుతుందని మనం నేర్చుకున్నాం.

## II. నీవు పాపివా?

పాపమును గూర్చి మనం నేర్చుకున్నదానిని ఆధారం చేసికొని, నిన్ను నీవు ఎలా తీర్చి దిద్దుకుంటావ్? సరియైనవని నీవనుకున్నవాటినే నీవెప్పుడూ చేసావా? నీకు సందేహంగా ఉన్న వాటన్నిటిని చేయకుండా ఉన్నావా? ప్రభువైన యేసు బోధించిన సూత్రాలు, అంటే ఆయన బోధనే ఎల్లప్పుడు జరిగించడంలో కొనసాగుతున్నారా? ప్రతి అవినీతి కార్యమునుండి తొలిగిపోయావా? నీవు చేయవలెనని ఎరిగిన మేలును ఎల్లప్పుడు నీవు చేశావా? వీటన్నిటికి నీవు "అవును" అనే జవాబు యిస్తే, నీవు ఎన్నడు పాపం చేయలేదన్నమాట. ఈ ప్రశ్నలన్నిటికి యథార్థంగా "అవును" అని చెప్పగల ఎవనినైనా నీవు ఎరుగుదువా?

1. ఎంతమంది మనుష్యులు పాపులు? [రోమా 3:23 చదువు.] పాపులు ఎందరు? ["అందరు" అని ఖాళీని పూరించు.] మనం పాపం చేసినప్పుడు, దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోతాం, అంటే, ఆయనకున్న పరిశుద్ధ స్వభావం మనం కలిగి యుండలేకపోతాం. మనం జీవించడానికి ప్రమాణంగా దేవుడు మనకు తన్ను తానే అప్పగించుకున్న సంగతిని జ్ఞాపకముంచుకో. దేవుడు అబద్ధమాడడు, మనం అబద్ధమాడ కూడదు. దేవుడు దొంగిలించడు, గనుక మనం దొంగిలించకూడదు. తనపట్ల మంచిగా నుండనివారికి కూడా దేవుడు మేలు చేస్తాడు, గనుక మనకు చెడ్డగానున్న వారికి సహితం మేలు చేయాలి (మత్తయి 5:44-48). దేవుని గుణగణాలను మనం అనుకరించవలసిన వారమైయుంటాం. ఇది జరిగించుటలో తప్పిపోయినప్పుడు, మనం పాపం చేసినట్లవుతాం.

పరిశుద్ధుడగు తమ సృష్టికర్తయొక్క పరిశుద్ధమైన స్వభావాన్ని కలిగియుండడంలో అందరు తప్పిపోయారు.

2. అందరు పాపం చేసినవారే అయితే, నీతిమంతులు ఎవరైనా ఉన్నారా? [రోమా 3:10 చదువు.] నీతిమంతులెందరు? ["ఒక్కడైనను లేడు" అనే దానితో ఖాళీని పూరించు.] దేవుడు ఒక్కడే నీతిమంతుడు, మనలో ఎవడును నీతిమంతుడు లేడు.

3. మనం నీతిమంతులం, ఎన్నడు పాపం చేయనివారమని చెప్పుకుంటే, మనలను గూర్చి దేవుడు ఏమంటాడు? [1 యోహాను 1:8 చదువు.] మనలను గూర్చి ఏమని చెప్పబడుతుంది? ["మనలను మనమే మోసపుచ్చుకుంటాం," మరియు "మనలో సత్యముండదు" అని ఖాళీలను పూరించు.] మనకు పాపం లేదని చెప్పుకుంటే మనకు మనమే యథార్థవంతులం కాకుండపోతాం. మనమందరం పాపం చేశాం. మనం పాపం చేశామని దేవుడు స్పష్టంగా తెలియజేశాడు (రోమా 3:23). పాపం చేయలేదని చెప్పుకునేవాడు దేవుని అసత్యవంతునిగా చేసినవాడై ఉంటాడు (1 యోహాను 1:10), పాపిగా ఉన్న తన స్థితిని తాను మార్చుకోలేడు సరిగదా, తన్ను తానే మోసం చేసికొంటున్నాడు. అతడు సత్యాన్ని ఎదుర్కొనడం లేదు గనుక, అతనిలో సత్యముండదు.

పాపము చేయనివాడవని నీవు చెప్పుకోవాలనుకోవు, కదా? పాపము అనే దానికి దేవుని యొక్క ప్రమాణాన్ని గూర్చి నేను ఆలోచించినప్పుడు, నేను పాపిని అనే వాస్తవాన్ని ఎదుర్కోవలసియుంటుంది. నీవు పాపం చేసినట్టు అంగీకరిస్తావా?

ఈ భాగంలో మనం నేర్చుకున్నదేమి? అందరు పాపులేనని మనం నేర్చుకున్నాం. దేవుని ప్రమాణాలను మనమందరం అతిక్రమించాము మరియు మనం చేసే వాటన్నిటిలో ఆయనలా ఉండడంలో తప్పిపోయాం (అని నేర్చుకున్నాం).

## III. నీ గతి (గమ్యం)

అందరు పాపం చేశారనేది వాస్తవం. పాపులు కానివారెవ్వరు లేరు. మనము క్షమింపబడని పాపులమో, లేక క్షమింపబడిన పాపులమో, అంటే, రక్షింపబడిన పాపులమో అయ్యుంటాం. నీవు ఎవరివైయున్నావు, క్షమింపబడిన పాపివా లేక క్షమింపబడని పాపివా? నీవు క్షమింపబడనివాడవైతే, నీ గతి ఏమైయుంటుంది, నీవు రక్షింపబడినవాడవైతే నీ గతి ఏమైయుంటుంది?

ఎడమవైపున ఉన్నవారిని గూర్చి ప్రభువు ఏమని చెప్పుతాడు? [మత్తయి 25:41 చదువు.] విడిచిపోవుడి అని ఆయన చెప్పేది దేనిలోనికి? ["నిత్య అగ్నిలోనికి" అనే మాటతో ఖాళీని పూరించు.] అగ్ని ఎంత కాలం ఉంటుంది? అగ్ని ఎన్నడు ఆరిపోదు అన్న విషయం విదితమే (మార్కు 9:48). అగ్ని ఎన్నడు ఆరిపోకపోతే, శిక్ష నిరంతరం కొనసాగుతూనే ఉంటుందన్న మాటే. శిక్ష కొనసాగకపోతే, అగ్ని కొనసాగుతుందా? అగ్ని, శిక్ష అనే రెండును "నిత్యమైనవే" (మత్తయి 25:41, 46).

శిక్ష విధింపబడినవారి "నిత్య అగ్నికిని" నిత్య శిక్షకును భిన్నంగా, రక్షింపబడినవారు పొందబోయేదేమి? [మత్తయి 25:46 చదువు.] కుడివైపున ఉన్నవారు ఏమి పొందుదురని ప్రభువు అన్నారు? ["నిత్యజీవము"తో ఖాళీని పూరించు.] అనీతిమంతులకు అగ్ని ఎలా

ఉంటుందో అలాగే నీతిమంతుల కొరకు జీవము నిత్యము ఉంటుంది. నీకు నిత్య అగ్ని ఉండబోతుందా లేక నిత్యజీవముండబోతుందా?

నిత్య అగ్నిలో దుష్టులు ఏమి చేస్తూ ఉంటారు? [ప్రకటన 14:11 చదువు.] వారికి బాధతో కూడిన పొగ యుగయుగములు లేచును, మరియు ఆ బాధనుండి వారికి ఏమి కలుగదు? ["విశ్రాంతి ఉండదు"తో ఖాళీని పూరించు.] ఆ బాధ కొనసాగుతూ ఉంటుంది. ఆ అగ్ని ప్రభావమునుండి అక్కడ ఉండేవారికి విశ్రాంతి ఉండదు. అది నిజమైన అగ్నియేనా? ఇది యొక ముఖ్యమైన ప్రశ్నయే, కాని జవాబు మనకు నిశ్చయముగా తెలియదు. అయినా, ఆ అగ్ని అక్షరార్థమైనది కానట్లయితే, అగ్నిలో ఉంటే ఎంత బాధగా ఉంటుందో ఆ బాధ అంతగా ఉంటుందని గుర్తించేలా మనకు సహాయం చేయడానికి అది ఉపయోగించబడింది.

క్షమాపణపొందని వారు అనుభవించే శిక్షకు భిన్నంగా, రక్షింపబడినవారు ఏమి చేస్తూ ఉంటారు? [ప్రకటన 14:13 చదువు.] వారు ఏమి పొందుతారు? ["విశ్రాంతి"తో ఖాళీని పూరించు.] విశ్రాంతిలో ఉన్నవారు "ప్రభువునందు ఉన్నవారని" గమనించు. ప్రభువు నందున్నది ఎవడు? "రక్షణ" అనే షీటునుండి, ప్రభువులోనికి లేక క్రీస్తులోనికి బాప్తిస్మం పొందడం ద్వారా ప్రవేశిస్తామని మనం నేర్చుకున్నాం (రోమా 6:3; గలతీ. 3:27). [వెనుక షీటులో ఉదహరించి, క్రీస్తులోనికి ఎలా ప్రవేశించాలో చర్చించు. పరలోకంలో ఉండే రక్షింపబడిన వారి గమ్యానికిని, నరకంలో ఉండే నశించినవారి గతికిని తారతమ్యాన్ని సూచించు. 190వ పేజీ చూడు.]

క్షమింపబడని పాపులు వారి శిక్షనుండి విశ్రమించడానికి కుదరదా? వారు ఎలా రియాక్ట్ అవుతారని ప్రభువు తెలిపారు? [మత్తయి 25:30 చదువు.] వారు ఎలా రియాక్టౌతూ ఉంటారు? ["ఏడ్పును, పండ్లుకొరుకుట"తో ఖాళీని పూరించు.] తాను చూచిన ఒక ట్రక్ యాక్సిడెంట్‌ను గూర్చి నా స్నేహితుడు నాతో చెప్పాడు. తాను అక్కడికి చేరేసరికి ట్రక్ మంటలతో చుట్టుకుందిట. వంకరపోయిన ముఖంతో బాధను పళ్ళ మధ్య బిగపెట్టి, ఆ మంటల బాధనుండి తప్పించుకొనడానికి వ్యర్థంగా తలుపు తెరుచు కొనడానికి ప్రయత్నిస్తున్న డ్రైవర్ లోపల చిక్కుకుపోయినట్టు చూచాడట. నిత్య అగ్నిలో శిక్షింపబడేవారు బాధతోను ఏడ్పుతోను పండ్లు బిగపెడ్తూ ఉంటారు.

దీనికి భిన్నంగా, రక్షింపబడినవారు, ఈ జీవితకాలమందు కష్టాలు అనుభవించినా, రాబోయే కాలంలో అందుకు భిన్నమైన అనుభవం పొందబోతారు. వారి జీవితం ఎలా ఉండబోతుంది? [ప్రకటన 21:4 చదువు.] వారు యిక ఎన్నడూ దేనిని అనుభ వించబోరు? ["ఏడ్పైనను వేదనయైనను ఉండదు"తో ఖాళీని పూరించు.] విచారకరమైన అనుభూతులన్నీ అంతరిస్తాయి. వారికి దుఃఖముండదు, వారు మరెన్నటికిని ఏడ్వరు.

క్షమాపణ పొందని పాపికి తన శిక్షయందు సంతోషముండదు. దానికి బదులుగా వానికి ఏమి ఉంటుంది? [రోమా 2:9 చదువు.] అతనికి ఏమి ఉంటుంది? ["శ్రమయు, వేదనయు"తో ఖాళీని పూరించు.] పాపికి బహిరంగమైన బాధ అనుభవించడం మాత్రమే గాక, మిక్కుటమైన అంతరంగ వేదన ఉంటుందని ఈ మాటలు సూచిస్తున్నాయి.

అలాటి భయంకరమైన అసౌకర్యానికి బదులు, రక్షింపబడిన పాపి ఆశీర్వదింప

బడతాడు. వారి బహుమానమందు రక్షింపబడినవారి రియాక్షన్ ఎలా ఉంటుంది? [మత్తయి 25:23 చదువు.] వారు ప్రవేశించేది దేనిలో? ["సంతోషములో"తో ఖాళీని పూరించు.] దుఃఖము, బాధా, లేని నిత్య సంతోషము నీతిమంతుల వరమైయుంటుంది.

పరలోకమందున్న తండ్రి వద్ద ఉండడానికి పాపము, దుఃఖము, మరణములతో కూడిన లోకాన్ని విడిచి ప్రభువైన యేసు (యోహాను 20:17), నిత్యమైనదియు (2 కొరింథీ. 4:18), భౌతికముకాని ఆత్మలు నివసించే దేవుని నివాసానికి తిరిగి వెళ్లారు. క్షమించబడని పాపి క్రీస్తుతో ఉండడానికి వెళ్లగలడా? [యోహాను 8:21 చదువు.] అతడు ఏమి చేయలేడు? ["క్రీస్తునొద్దకు వెళ్లలేడు"తో ఖాళీని పూరించు.]

రక్షింపబడినవాని విషయంలో ఇది నిజమైయుంటుందా? [యోహాను 14:3 చదువు.] అతడు ఎవరితో కూడ ఉండడానికి కొనిపోబడతాడు? ["క్రీస్తుతో కూడ ఉండడానికి"తో ఖాళీని పూరించు.] తన పాపములోనే చనిపోయిన క్రీస్తుతో ఉండుటకు ఎన్నడును కొనిపోడు అనే దానితో, అతడు తన పాపములకు క్షమాపణ పొంది యున్నట్టయితే, ఆయనతో కూడా ఉంటాడనేది వ్యక్తమైయుంది. రక్షింపబడినవారు నిత్యమైన భూమిలో నివసించడానికి పరిమితి చేయబడి ప్రభువు యొక్క నిత్య నివాసంనుండి వేరుచేయబడినవారై ఉంటే వారు ప్రభువుతో కూడా ఉండడానికి కొనిపోబడనట్టయితే, పైనున్న ప్రతిపాదన అర్థసహితమైయుంటుంది. రక్షింపబడినవారు ప్రభువుతో కూడా ఉండడానికి కొనిపోబడతారు (యోహాను 12:26).

దుష్టుల యొక్క నిత్య నివాసము ఏమైయుంటుంది? [మత్తయి 10:28 చదువు.] వారు ఎక్కడ ఉండబోతారు? ["నరకము"తో ఖాళీని పూరించు.] "నశింపజేయబడు" అని అదే గ్రీకు పదం సూచించింది మత్తయి 9:17లో. ద్రాక్షా తిత్తులు పిగిలిపోతాయి, పాడైపోతాయి. నరకమనేది నిర్మూలమయ్యే స్థలం కాదు, దాని బదులుగా అది నిత్యం పాడైపోయే చోటు, అక్కడికి వెళ్లేవారు నిత్య నాశనమనే దండన పొందుతారు (2 థెస్స. 1:9). పాపములు క్షమింపబడని పాపి యొక్క గమ్యము నిత్య శిక్షయై ఉంటుంది.

నరకంలో ఉండడానికి బదులు, రక్షింపబడిన వ్యక్తి నిత్యము ఎక్కడ జీవిస్తాడు? [1 పేతురు 1:3, 4 చదువు.] రక్షింపబడినవారికి ఏమి నిలువచేయబడి ఉంది? ["పరలోకము"తో ఖాళీని పూరించు.] రక్షింపబడినవారెల్లరు ప్రభువుతో కూడ ఉండడానికి పరలోకం కొనిపోబడతారు.

పాపి యొక్క శిక్షను గూర్చి మరోసారి తిలకించు. అతడు క్రీస్తుతో కూడ ఉండనేరడు, కాని దానికి బదులు నరకంలో, శ్రమలో, వేదనలో, విశ్రాంతి లేనివాడై, అది నిత్య అగ్నియై ఉన్నందున ఏడ్పు, పండ్లు కొరుకుటయూ ఉండబోతుంది.

తన గతికి భిన్నంగా, రక్షింపబడినవానిని గమనించు. రక్షింపబడిన వ్యక్తి ప్రభువైన యేసుతో కూడ పరలోకంలో ఉంటాడు. అక్కడ దుఃఖము ఏడ్పులేని నిత్య సంతోషము అతనికి ఉంటుంది. తన ప్రయాసలన్నిటిని మాని అక్కడ విశ్రమిస్తాడు, దేవునితో నిత్య జీవాన్ని అతడు అనుభవిస్తూ ఉంటాడు.

ఈ భాగంలో మనం ఏమి నేర్చుకున్నాం? రక్షింపబడినవానికిని పాపికిని నిత్య గమ్యం పూర్తిగా వేరై ఉంటుందని, పరలోక ఆనందాన్ని అనుభవించడానికి రక్షింపబడిన

వాడు కొనిపోబడతాడని, నిత్య అగ్నితో కలుగజేయబడే వేదనకు, శ్రమకు పాపి గురి చేయబడతాడని నేర్చుకున్నాం.

## IV. **గమ్యాన్ని తీర్మానించేది ఏది?**

మన గమ్యాన్ని తీర్మానించుకొనడంలో మనం సహాయపడగలమా? శిక్షింపబడేదెవరు? [రోమా 2:8 చదువు.] శిక్షింపబడేదెవరు? ["సత్యమునకు లోబడనివారు"తో ఖాళీని పూరించు.] ఇది బైబిలు యొక్క నమ్మదగిన బోధయేనా? [2 థెస్స. 1:8 చదువు.] శిక్షింపబడేదెవరు? ["సువార్తకు లోబడనివారు"తో ఖాళీని పూరించు.]

వీరు శిక్షింపబడువారై ఉంటే, బహుమానం పొందేవారెవరని నీవు ఆలోచిస్తున్నావ్? [మత్తయి 7:21 చదువు.] రాజ్యములో ప్రవేశించేదెవరు? ["తండ్రి యొక్క చిత్తము చేయువారే"తో ఖాళీని పూరించు.] ప్రభువు ఆశీర్వదించేది ఎవరిని? [హెబ్రీ. 5:9 చదువు.] నిత్య రక్షణ ప్రభువైన యేసు ఎవరికి ప్రసాదిస్తారు? ["విధేయులైన వారికి" తో ఖాళీని పూరించు.]

ఈ భాగంలో మనం ఏమి నేర్చుకొన్నాం? ప్రభువైన యేసు ద్వారా వచ్చిన సత్యానికి మనం లోబడకపోయినట్లయితే (యోహాను 1:17), మనము నిత్యము శిక్షింపబడతాం, అయితే మనము ఆయనకు విధేయులమైతే, నిత్య రక్షణ పొందుతామని నేర్చుకున్నాం.

## **సంగ్రహము**

ఇది ముఖ్యమైన పాఠంగా ఉంది, ఎందుకంటే ఆనందదాయకమైన నిత్యగమ్యాన్ని పొందడానికి మనం ఏమి చేయగలమో యిందులో మనం చదివాం.

I. పాపమంటే ఏంటి? రైటని మనకు సందేహం వచ్చిన దానిని చేయడం, ఆజ్ఞను అతిక్రమించడం, సకల దుర్నీతి, మేలు చేయాలని ఎరిగి అలా చేయకపోవడమే పాపం.

II. నీవు పాపివా? అవును. మనమందరం పాపులమే.

III. పాపికీ, రక్షింపబడినవానికీ గమ్యం ఏమిటి? దేవుని యొక్కయు, క్రీస్తు యొక్కయు ప్రసన్నతలేని నరకంలో పాపి నిరంతరం శిక్షను అనుభవిస్తాడు. రక్షింపబడిన వ్యక్తి దేవుని యొక్కయు క్రీస్తు యొక్కయు ప్రసన్నతను పరలోకమందు నిరంతరం అనుభవిస్తూ, ఆనందిస్తూ ఉంటాడు.

IV. నీ నిత్యగమ్యము ఏమి చేశావు లేక చేయలేదు అనే దానిచే నిర్ణయింపబడుతుందా? యేసుక్రీస్తు ద్వారా తేబడిన సత్యానికి లోబడ్డావో లేదో అనేదానిచే నీ నిత్యగమ్యం తీర్మానించబడుతుంది.

యేసుతో కూడ నీవు పరలోకానికి చేరతావా? నీవు రక్షింపబడ్డావా? నీవు రక్షింపబడకున్నట్టయితే, రక్షింపబడడానికి నీవు చేయవలసినదేమి? ఇప్పుడే ప్రభువునకు లోబడినవాడవై ఆయనకొరకు ఎందుకు జీవించకూడదు? ఆయనకు లోబడినట్లయితే అంతా లాభమే, విలువైనదేదీ నీవు పోగొట్టుకొనవు. ఇప్పుడే ఎందుకు లోబడకూడదు? యేసుకు లోబడడానికి నీవెప్పుడైనా ప్లాన్ చేసినట్లయితే, ఇప్పుడే మిక్కిలి అనుకూలమైన

సమయం. నీవు లోబడిన తరువాత, ప్రభువు నీతోకూడ ఉండి ఆత్మచేత (ఎఫెసీ. 3:16) ఆయనతో నిత్యముండునట్లు జీవించేలా నీకు సహాయము చేయుననే నిశ్చయత నీవు కలిగియుండవచ్చు. యేసుతో నేడు అనుదిన సహవాసమందు ఆనందించడానికిని, ఈ జీవితం ముగిసిన పిమ్మట ఆయనతో నిత్య సంతోషం అనుభవించడానికిని నీవు కోరుతున్నావా? నీవు ఏలాటి నిర్ణయం తీసికోవాలని కోరుకొంటున్నావు? యేసుతో కూడా బాప్తిస్మమందు పాతిపెట్టబడడానికి నీవు యిప్పుడు సిద్ధంగా ఉన్నావా?

**సువార్త ప్రకటన**

"మనం సంభవింపజేసేవరకు ఏదీ సంభవించదు" అని ఒక గొప్ప వ్యవహార కర్త ఒకప్పుడు రాశాడు. మన సువార్త ప్రకటనలో మనం ఉద్దేశించకపోతే అతి శ్రేష్ఠమైనది ఎప్పుడు సంభవించదు.

"అతని ఆత్మనే మనము ప్రేమించునట్లు మన పొరుగువాడు దేహములేని ఆత్మయో, అతని క్షేమమును మాత్రమే లక్ష్యపెట్టుటకు ఆత్మలేని శరీరమో; సమాజంలోనుండి వేరుచేయబడిన శరీరాత్మయో కాదు. శరీర – ఆత్మలు కలిగిన మనిషిని నా పొరుగువానిగా దేవుడు సృజించాడు. గనుక, దేవుడు అతనిని నిర్మించిన తీరులోనే మనము మన పొరుగువారిని ప్రేమించినట్లయితే, అతని సంపూర్ణ క్షేమం కొరకు తప్పనిసరిగా అక్కర కలిగియుండాలి. అతని ఆత్మ, అతని శరీరం, మరియు అతని సమాజం యొక్క క్షేమం గూర్చి అక్కర కలిగియుండాలి."

John R. W. Stott
"The Great Commandment ...
The Great Commission,"
In *World Evangelization*